ప్రజాశక్తి

సోమవారం 4 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ట్రాక్టర్, ఆక్రమణదారుడిని అదుపులోకి తీసుకున్న విఆర్ఒ

చెరువును ఆక్రమించి సాగుకు యత్నం

- ఆక్రమణదారుడిని, ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్న విఆర్ఒ

ప్రజాశక్తి- రాచర్ల

చెరువు భూమిని ఆక్రమించి సాగు చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిని రెవెన్యూ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇరగబోయిన రమణయ్య అనే రైతు చెరువు భూమిని ఆక్రమించాడు. అందులో పంటలు సాగు చేసేందుకు ట్రాక్టర్‌తో దున్నుతున్నాడు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న యడవల్లి గ్రామ రెవెన్యూ అధికారి శ్రీరామ్ రంగయ్య వెంటనే చెరువు దగ్గరకు వెళ్లాడు. ఆక్రమణదారుడైన రమణయ్యను, ట్రాక్టర్ డ్రైవర్‌ను, ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. రమణయ్య, ట్రాక్టర్ డ్రైవర్‌ను సోమవారం రాచర్ల తహశీల్దార్ ఎదుట హాజరు పరుచనున్నట్లు విఆర్ఒ శ్రీరామ్ రంగయ్య తెలిపారు.

జిల్లా అభివృద్ధిపై సమగ్ర చర్చే కీలకం

- తాత్కాలిక సమస్యలు ఏకరువు పెడితే ప్రయోజనం శూన్యం
- ఈపాటికే వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- జిల్లాకు రూ.10వేల కోట్లు ప్యాకేజీ కోరుతున్న వామపక్షాలు
- నేడు డిఆర్‌సి సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

జిల్లా అభివృద్ధిపై సమగ్ర చర్చ జరిగితేనే ప్రయోజనంగా ఉంటుంది. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. అందుకు ప్రణాళికలు రూపొందించాలి. కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి. ఎందుకంటే ఇప్పటికే కేంద్రం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చింది. అంటే జిల్లా అన్ని రకాలుగా వెనుకబడి ఉందన్న విషయం ఆలస్యంగానైనా కేంద్రం గుర్తించింది. ఇపుడు జిల్లాలోని ప్రజాప్రతినిధులు సోమవారం జరిగే డిఆర్‌సి సమావేశంలో జిల్లాను ఇపుడున్న పరిస్థితి నుంచి అభివృద్ధి వైపు ఎలా తీసుకుపోవాలన్న దానిపైనే దృష్టిసారించాలి. ఆ దిశగానే చర్చలు సాగాలి. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. అలా కాకుండా నియోజకవర్గాల్లో తాత్కాలిక సమస్యలు ఏకరువుపెడితే ప్రయోజనం ఉండదు. సాదాసీదాగా మాట్లాడితే ఉపయోగం తక్కువే. ఈ విషయాన్ని పాలకపక్ష ఎమ్మెల్యేలు గుర్తించాలి. ఇద్దరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, మిగతా ఎమ్మెల్సీలు కూడా ఇదే కోణంలో ఆలోచించాలి.

కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి డిఆర్‌సి సమావేశం జరుగుతోంది. దీనికి ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తోపాటు జిల్లా మంత్రి డాక్టర్ డోలావీరాంజనేయ స్వామి, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. ఇందుకోసం అధికారులు నివేదికలూ సిద్ధం చేశారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారు. అవన్నీ స్థానికంగాఉన్న సమస్యల ఆధారంగా జనం నుంచి వచ్చిన విన్నపాల నేపథ్యంలో ఇచ్చినవి. వాటిని పరిష్కారం చేయాల్సిన అవసరమూ ఉంది. అయితే జిల్లా ఏర్పాటయ్యాక ఇప్పటికీ వెనుకబాటు కొనసాగుతోంది. జిల్లాలోని సహజ వనరుల ఆధారంగా అభివృద్ధికి ప్రణాళికలు కనిపించడం లేదు. ప్రత్యామ్నాయ విధానాలు రూపొందించాలి. గతంలో సిపిఎం, ఇతర వామపక్షాలు కూడా పాద యాత్రలు నిర్వహించి జిల్లా సమగ్రాభివృద్ధికి ఏం చేయాలనేదానిపై ప్రతిపాదనలూ రూపొందించి ప్రభుత్వాలకు అప్పగించారు. ఇప్పటికీ చర్యలు మాత్రం లేవు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప అభివృద్ధికి తీసుకునే చర్యలు తక్కువగానే ఉన్నాయి. ఎప్పుడు ఏ సమస్య ముందుకు వస్తే దానిపైనే దృష్టిసారించి తాత్కాలిక చర్యలు తీసుకోవడం తప్ప శాశ్వత పరిష్కార మార్గాలు లేవు. జిల్లాలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు క్లిష్టంగానే ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేవు. జనం జీవన ప్రమాణాలు మెరుగునకు చర్యలు లేవు. ఉపాధి లేక ఇప్పటికీ ఏటా లక్షలాది మంది వసల పోతున్నారు. జనాభా అందరికీ రక్షిత తాగునీరు లేక కనిగిరి ప్రాంతంలో కిడ్నీల వ్యాధులు ఆప్రాంత ప్రజానీకాన్ని వేధిస్తూనే ఉన్నాయి. ఇలా అనేక రకాల సమస్యలు వెంటాడుతున్నాయి. విద్య, వైద్య రంగాల్లో తిరోగమనం దిశ నడుస్తోంది. 350 ప్రాథమిక పాఠశాలలను నూతన విద్యా విధానంలో మూసేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, మందుల కొరతతో పేదలకు వైద్యం ఎండమావిగానే ఉంది. ఇక ఉపాధి పెద్ద సవాలుగా మారింది. చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవు. ఇతర ప్రాంతాలకు

▶ 3లో

చీరాల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి

సిపిఎం మహాసభ తీర్మానం

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి

ప్రజాశక్తి - చీరాల

చీరాల నియోజకవర్గ సమగ్రాభివద్ధికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సిపిఎం చీరాల ప్రాంతీయ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. స్థానిక అంబేద్కర్ భవనంలో సిపిఎం చీరాల ప్రాంతీయ 11వ మహాసభ ఆదివారం నిర్వహించారు. సభకు సిపిఎం నాయకులు ఎం. వసంతరావు, డి.నారపరెడ్డి, చిరంజీవి అధ్యక్షత వహించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం జీవన భృతి కింద రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాడరేవు సముద్ర తీరంలో మినీ హార్బర్ నిర్మాణం చేపట్టాలన్నారు. వాడరేవు నుంచి రామాపురం వరకూ విస్తరించి ఉన్న సముద్ర తీరంలో పర్యాటక రంగం అభివద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టాలని కోరారు. పట్టణ జనాభాకు తగిన స్థాయిలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి పారిశుధ్య మెరుగుదలకు కృషి చేయాలన్నారు. మురుగునీటి పారుదలకు అవకాశం ఉన్న కుందేరులో ఆక్రమణలు తొలగించాలని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. చీరాల పట్టణాన్ని పారిశ్రామికంగా అభివద్ధి చేసేందుకు ఈపూరుపాలెం వద్ద కేటాయించిన ఆటోనగర్ స్థలంలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ఎపిఐఐసి ద్వారా ప్రభుత్వమే ఆర్థిక వనరులు సమకూర్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. గవినివారిపాలెం ఎత్తిపోతల పథకానికి ప్రస్తుతం ఈపూరుపాలెం స్ట్రైట్‌కట్ ద్వారా మురుగునీటిని సరఫరా చేస్తున్నందున భూములు కలుషితమై రైతులు పంటల నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ భూములను దష్టిలో ఉంచుకుని చివరి భూములకు నీళ్లు అందించే విధంగా ఎత్తిపోతల పథకాల పరిధిలో ఆయకట్టు స్థిరీకరించి సాగునీటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపూరుపాలెం స్ట్రైట్‌కట్ సముద్రంలో కలిసే ప్రాంతంలో అన్యాక్రాంతమైన సీమౌత్ ప్రాంతాన్ని పున:పరిశీలన చేయాలన్నారు. గవినివారిపాలెం, విజయలక్ష్మీపురం, పచ్చమొగిలి ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లోకి వస్తున్న సముద్రపు ఉప్పునీటి ప్రమాదాన్ని

▶ 3లో

ప్రభుత్వ పథకాల కోసం నిరీక్షణ

- పనిచేయని వెబ్‌సైట్లు
- వెలవెలబోతున్న గ్రామ సచివాలయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రభుత్వ పథకాలైన పింఛన్లు, రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా హామీలను అమలు చేసే ప్రయత్నం చేయలేదు. దారఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వ వెబ్‌సైట్‌లు కూడా తెచుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీలకు, పాలనకు పొంతన లేకుండా పోయిందని పేర్కొంటున్నారు. గ్రామ స్వరాజ్యాన్ని సాధిస్తామంటూ గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ సక్రమంగా సాగేందుకు అవసరమైన ఉద్యోగులను నియమించింది. మీ సేవ, ఎపి ఆన్‌లైన్ కేంద్రాల్లో అందించే సేవలన్నింటినీ సచివాలయాల పరిధిలోకి తీసుకొచ్చింది. గత ఐదేళ్ల కాలంలో ఏ పని కావాలన్నా ప్రజలు సచివాలయాన్నే ఆశ్రయించేవారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థ ఉన్నప్పటికీ ప్రజలకు అందించే సేవల్లో మాత్రం అవాంతరాలు తప్పడం లేదు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కొన్ని వెబ్‌సైట్లు మూతపడ్డాయి. దీంతో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. పట్టణ, పల్లెల్లో ప్రజలకు సత్వరమే సమస్యలు పరిష్కారం అయ్యేలా ఏర్పాటైన సచివాలయాలు ప్రస్తుతం ప్రజలకు ఉపయోగకరంగా లేవనే భావన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా వైబ్‌సైట్లు పనిచేయక పోవడంతో ఆరోగ్యశ్రీలో వైద్య సేవలు పొందే రోగుల బాధలు అన్ని ఇన్ని కావు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో సేవలకు నిరాకరిస్తున్నారు. వయస్సు అర్హత ఉన్నా ఇంటి స్థలం, పింఛను, రేషన్ కార్డు, పక్కా గృహాల కోసం దరఖాస్తులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది.

అందుబాటులో సచివాలయాలు ..

జిల్లాలో 884 సచివాలయాలు అందుబాటులో ఉన్నాయి. యర్రగొండపాలెం నియోజకవర్గ

▶ 2లో

ప్రభుత్వ పథకాల కోసం నిరీక్షణ

(మొదటిపేజీ తరువాయి)

పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 21, పుల్లలచెరువు మండలంలో 18, త్రిపురాంతకం మండలంలో 21, పెద్దారవీడు మండలంలో 14, పెద్దదోర్నాల మండలంలో 12 సచివాలయాలు అందుబాటులో ఉన్నాయి. గతంలో సచివాలయాల వ్యవస్థ ద్వారా 545 రకాల సేవలు అందించేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక సచివాలయాల్లో సేవలు నిర్వీర్యమయ్యాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూటమి సర్కార్ అధికార పగ్గాలు చేపట్టి ఐదు నెలలు అయినా కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల నమోదుకు చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. పథకాలకు సంబంధించిన వెబ్‌సైట్లు పని చేయకపోవడంతో ప్రజలు రేషన్ కార్డులు, పింఛన్ల కోసం సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గతంలో ఏ పనికైనా సచివాలయాలకు వెళ్లే పరిస్థితి ఉండటంతో సందడిగా కనిపించేవి. ప్రస్తుతం ఆ వాతావరణం కన్పించడం లేదు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్తున్న ప్రజలకు సచివాలయ సిబ్బంది నుంచి వెబ్‌సైట్లు పని చేయడం లేదనే సమాధానం తప్ప ఇంకేమీ రావడం లేదు.

వెబ్‌సైట్‌లో తెరుచుకునేదెప్పుడు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలకు, రాజకీయాలు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి ఐదు నెలలు కావస్తోంది. పింఛను పెంపు, ఉచిత గ్యాస్ పంపిణీ మినహా మరే ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయాల చుట్టూ తిరుగుతున్నాం

జూపల్లి వెంకటేశ్వర్లు, యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు వస్తాయని ఆశపడ్డాం. సచివాలయాల్లో వెబ్‌సైట్లు తెరుచుకోక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు మూడేళ్ల నుంచి ప్రయత్నం చేస్తున్నా. ఇద్దరు పిల్లలు పుట్టినా అవకాశం రాలేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వెబ్‌సైట్‌లను తెరచి వివిధ రకాల పథకాలకు దరఖాస్తులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.

ఇంటి స్థలం లేక అగచాట్లు

షేక్ అబ్దుల్ రహమాన్, యర్రగొండపాలెం

ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నాం. గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నాం. మంజూరు కాలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా వస్తుందని ఆశ పడ్డాం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు గడుస్తున్నా ఇంటిస్థలానికి దరఖాస్తులు చేసుకునేందుకు వెబ్‌సైట్‌లు తెరుచుకోలేదు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి, యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలు ఇచ్చింది. అధికారం చేజిక్కించుకొని ఐదు నెలలు గడుస్తున్నా సంక్షేమం మాటే ఊసెత్తడం లేదు. దీంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులకు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి.

బీటీ రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

బిటి రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలో గల వెంగపల్లి నుంచి ఎలికవారిపల్లి వరకు నిర్మాణంలో ఉన్న బిటి రోడ్డును తిమ్మారెడ్డిపల్లి తెలుగుదేశం నాయకులు కూడలి దశరథ, వార్డు మెంబర్ ఇరకసాని నరసయ్య, వంత్ర శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంజూరు చేసిన కోటి రూపాయల బిటి రోడ్డును జరుగుతున్న సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టరుకు సూచించారు. తొందరలోనే బీటీ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 445/2023

కదిరెపోగు జోస్పిన్ .. వాది

యెదరి

గుడిమె జయన్న .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

గుడిమె జయన్న తండ్రి దానం,
వయస్సు 60 సంవత్సరాలు,
హిందూ, వ్యాపారం,
నివాసం: పామూరుపల్లె గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 04-11-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 04-11-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 04-11-2024

ఇట్లు
పరదేశి నిరంజన్ కుమార్,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

నాగశిలలకు పూజలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని బుడిచావిడి వద్ద చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో బయటపడిన పురాతన నాగ శిలలకు, శాసనానికి స్థానిక మహిళలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 60 సంవత్సరాలకు పైగా ఇక్కడ నాగ శిలలు ఉన్నట్లు తెలియదని, ఆక్రమణల తొలగింపు వలన బయటపడ్డాయని, అది కూడా కార్తీకమాసం ప్రారంభంలో బయటపడటం సంతోషంగా ఉందని అన్నారు. నాగుల చవితి రోజున మహిళలు ఈ పురాతన నాగశిలల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం పట్టణానికి చెందిన చక్కా వెంకట సుబ్బారావు, తండ్రి: నాగభూషణం చక్కా (లేట్) అను వ్యక్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఒరిజినల్ డాక్యుమెంట్లు జిరాక్స్ తీయించుకునేందుకు వస్తుండగా మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజారులో జారిపోయినవి. వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరు. డాక్యుమెంట్ల నెంబర్లు: 124/1995, 209/1995, 2681/2007, 1087/2011, 2399/2011, 47/2017, 46/2017,

ఇట్లు
చక్కా వెంకట సుబ్బారావు
మార్కాపురం, ప్రకాశం జిల్లా
సెల్: 9440265398.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి, కోర్టులో

O.S.No: 121/2024

బైరపునేని సుబ్బారావు ...... వాది

V/s

వెంపరాల శ్రీనివాసరావు ...... ప్రతివాది

To

వెంపరాల శ్రీనివాసరావు
S/o చిన్న రోశయ్య.
కూకట్లపల్లి (గ్రామం),
బల్లికురవ (మండలం), బాపట్ల (జిల్లా).

పై తెలిపిన దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున ఈనోటీసు ద్వారా మీకు తెలియజేయునది. ఏమనగా పై నంబరు దావా తే 27-11-2024 దికి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయముగా గాని, లేక వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 27-11-2024

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది : 02-11-2024

ఇంటూరి హనుమంతరావు B com.,B.L.,
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
Cell : 9849045636

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయస్థానం, ఒంగోలు

(స్వర్ణ నితిన్ సాయి S/o స్వర్ణ భవాని చరణ్ ప్రసాద్ కు సంబంధించిన పిటిషన్)

G.W.O.P. 20/2024

బిట్వీన్
స్వర్ణ భవాని చరణ్ ప్రసాద్, S/o లేటు కన్నయ్య
R/o కారంచేడు గ్రామం - 523 168
బాపట్ల జిల్లా ((పాత ప్రకాశం జిల్లా).....పిటిషనర్

మరియు

నిల్ ....ప్రతివాదులు

పై నెంబరు కేసులో స్వర్ణభవాని చరణ్ ప్రసాద్ S/o లేటు కన్నయ్య గారు షెడ్యూలు దాఖలాస్థి స్వర్ణ శాంతమ్మ గారికి సెటిల్ మెంట్ దస్తావేజు నెం.1112/1935 ద్వారా సంక్రమించి, ఆమె తదనంతరం ఆమె ఏకైక కుమారుడు స్వర్ణ కన్నయ్య గారు మరియు తన భార్య సరోజిని దేవి గారలకు సంక్రమించి వారి తదనంతరం పిటిషనర్ అయిన స్వర్ణ భవాని చరణ్ ప్రసాద్ ఏకైక సంతానము అయినందున, ఏ ఇతర సంతానం లేనందున షెడ్యూలు ఆస్థి స్వర్ణ భవాని చరణ్ ప్రసాద్ కు సంక్రమించినందున కందుల సుగుణ అనే ఆమెకు జి.పి.ఏ ఇచ్చి రద్దుపరచినట్లు సదరు ఆస్థిలో తనతో పాటు తన కుమారులు అయిన స్వర్ణ జయవర్ధన్ మరియు స్వర్ణ నితిన్ సాయి లకు ఒక్కొక్కరికి 1/3 వంతు హక్కు కలిగి ఉన్నదని సదరు స్వర్ణ నితిన్ సాయి మైనర్ అయినందున షెడ్యూలు ఆస్థిలో మైనరు యొక్క 1/3 వంతు భాగం విక్రయించుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ పిటిషన్ దాఖలు పరచినారు.

కావున ఈ విషయముపై ఎవరికైనా ఏవైనా అభ్యంతరములు ఉన్న ఎడల తేదీ 22-11-2024న ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపగోరుచున్నాము.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు స.రి ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని వార్డు నెం.2, బ్లాకు నెం.2, టౌన్ సర్వే నెం.200, బండ్లమిట్ట, మంగలిపాలెం, ఎలక్ట్రిసిటీ నెం.8546, ఇంటి పన్ను అసెస్మెంట్ నెం. 1035913767, డోర్ నెం.20-1-140 రు గల పెంకుటిల్లు కు హద్దులు :-

తూర్పు : స్వర్ణ కోటేశ్వరరావు వగైరాలు ఈ దిశ 30 అ.6 అం.లు
దక్షిణం : స్వర్ణ సత్యనారాయణ వగైరాల ప్రహరీగోడ ఈ దిశ 19 అ. 3 అం.లు
పడమర : స్వర్ణ సత్యనారాయణ ఈ దిశ 39 అ.6 అం.లు
ఉత్తరం : లంబాడీ డొంక - రోడ్డు ఈ దిశ 9 అ. 3 అం.లు

పై హద్దులలోని 696 చ.అ.లు లేక 9 గదుల 48 చ.అ.లు లేక 77 3/9 చదరపు గజజముల విస్తీర్ణము గల స్థలమున్ను, అందు 216 చదరపు అడుగుల విస్తీర్ణము కట్టుబడి కల్గిన పెంకుటిల్లున్ను అందున్న తలుపులు, కిటికీలు, ఇతర విద్యుత్తు పరికరముల ఫిట్టింగ్స్ తదితరములతో సహా.

వాయిదా : 22-11-2024

// కోర్టు వారి ఆదేశాల మేరకు //

ఒంగోలు,
తేదీ.03-11-2024 ఇట్లు

వై. సునీల్ కుమార్
న్యాయవాది, ఒంగోలు

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, తాటిచర్ల గ్రామ కాపురస్తుడు **గోపు సుబ్బరాయుడు గారి కుమారుడు గోపు వెంకట సుబ్బయ్య** గారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన విక్రయ **దస్తావేజు నెం.4561 ఆఫ్ 2021** ద్వారా కొనుగోలు చేసి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నారు. సదరు దస్తావేజునకు ఒరిజినల్ లింక్ దస్తావేజు అయిన గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన **దస్తావేజు నెం.994 ఆఫ్ 2021ను** పోగొట్టుకొని యున్నారనీ, ఎంత వెతికినను దొరకలేదనీ, సదరు విషయమై నా క్లయింటు కొమరోలు పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి యున్నారని, సదరు విషయమై సదరు పోలీసు వారు పోయిన సదరు దస్తావేజు దొరక లేదని సర్టిఫికేట్ ఇచ్చి యున్నారు. ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింట్ మర్రిబోయిన గురవయ్య గారి కుమారుడు బాల గురవయ్య గారికి విక్రయించుటకు విక్రయ ఖరారు అగ్రిమెంట్ వ్రాయించి యున్నారు. ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన హక్కులు గానీ, అభ్యంతరములు గానీ యున్న యెడల లేదా సదరు పోయిన దస్తావేజు దొరికిన యెడల లిఖిత పూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీస్ ప్రచురించబడిన **(15) పదిహేను** దినములలోపు ఈ క్రింది సంతకం దారును సంప్రదించగలరు. లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరములు గానీ, హక్కులు గానీ లేవనీ, సదరు పోయిన దస్తావేజు దొరక లేదని భావించి మా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి విక్రయ కార్యక్రమములు పూర్తి చేయగలరు. గడువు తర్వాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటును గానీ, తదుపరి జరుగు లావాదేవీలను గానీ బద్ధ పరచజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు: ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం గిద్దలూరు నగర పంచాయితీ ఏరియాలో చేరిన గిద్దలూరు గ్రామ సర్వే నెం.790, 8వ వార్డు, 17వ బ్లాక్, సెయింట్ పాల్స్ బి.యిడి కళాశాల సమీపంలో **అసెస్‌మెంటు నెం:1148013180** రు. డోర్ నెంబరు లేని ఆర్ సి సి మహాడి మిద్దెకు హద్దులు.

తూర్పు: రాకపోకల 16 అడుగులు వెడల్పు గల రస్తా, **దక్షిణం:** సొసైటి రోడ్డు, **పడమర:** కొత్తకోట ఐతంరాజు తాలూకు స్థలము, **ఉత్తరం:** సంగన బోయిన శ్రీనివాసులు తాలూకు స్థలము.

గిద్దలూరు నగర పంచాయితీ వారికి ఉచితంగా దాఖలు పరచిన 15.03 చ.గ. వైశాల్యం గల స్థలం పోను మిగిలిన 833.58 చ.అ. లేక 92.62 చ.గ. వైశాల్యం గల స్థలము.

ఇట్లు...**చల్లా వెంకటప్పారెడ్డి,** న్యాయవాది
డోర్ నెం.46-139-63, 2వ లైన్, క్రిష్టా నగర్,
వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సమతా నగర్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా. సెల్ : 9848044909

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి, కోర్టులో

O.S.No: 122/2024

బైరపునేని @ బైపినేటి వెంకట్రావు ...... వాది

V/s

తంబళ్ల శ్రీనివాసరావు ...... ప్రతివాది

To

తంబళ్ల శ్రీనివాసరావు
S/o వెంకటరత్నం
కూకట్లపల్లి (గ్రామం),
బల్లికురవ (మండలం), బాపట్ల (జిల్లా).

పై తెలిపిన దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది. ఏమనగా పై నంబరు దావా తే : 27-11-2024 దికి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయముగా గాని, లేక వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 27-11-2024

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది : 02-11-2024

ఇంటూరి హనుమంతరావు B com.,B.L.,
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
Cell : 9849045636

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 204/2021

Between:-
వద్దినేని సుబ్బయ్య .... వాది

మరియు

కొర్రపాటి వెంకట ప్రసాద్ .... ప్రతివాది

To

కొర్రపాటి వెంకట ప్రసాద్ S/o వెంకటరామయ్య,
ముప్పవరం (గ్రామం) జె. పంగులూరు (మండలం)
బాపట్ల (జిల్లా).

పై నెంబరు దావాలో వాది మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు మీకు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది : 06-11-2024న ఉదయం 10.30 లకు మీరు గానీ, మీ తరఫున వకీలు గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 06-11-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి ఇట్లు

యర్రమోతు రమేష్ బాబు
వాది తరుపు న్యాయవాది, అద్దంకి
సెల్ నెం **99660 46270**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 153/2020

Between:-
చుండూరి మురళీ సుధాకరరావు ....వాది

మరియు

మంచాళ్ళ వెంకట వీరేంద్రనాథ్ ..... ప్రతివాది

To

మంచాళ్ళ వెంకట వీరేంద్రనాథ్
S/o వెంకట రంగారావు , మారంవారి వీధి, అద్దంకి,
పట్టణం, (మండలం) బాపట్ల (జిల్లా).

పై నెంబరు దావాలో వాది మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు మీకు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది 06-11-2024 న ఉదయం 10.30 లకు మీరు గానీ, మీ తరఫున వకీలు గానీ పైకోర్టు వారి ఎదుట హాజరైమీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 06-11-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి ఇట్లు

యర్రమోతు రమేష్ బాబు
వాది తరుపు న్యాయవాది, అద్దంకి
సెల్ నెం **99660 46270**

విద్యుత్ సిబ్బందిపై ఎఇ వేధింపులు

మంత్రికి ఫిర్యాదు చేసిన బాధితులు

ప్రజాశక్తి-కొండపి

కొండపి విద్యుత్ శాఖ ఎఈపై ఆ శాఖ సిబ్బంది రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామికి ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. విద్యుత్ ఏఈ తోటి సిబ్బందిని నానా ఇబ్బందులు పెడుతూ కులం పేరుతో దుర్భాషలాడుతున్నాడని మంత్రికి విన్నవించుకున్నారు. ఇతను అధికారి అన్న అహంతో క్రింది స్థాయి సిబ్బందిని కొట్టడం కూడా జరిగిందని సిబ్బంది ఆరోపించారు. ప్రస్తుతం కొండపి సబ్‌స్టేషన్‌లో లైన్‌మేన్ నాయక్‌ను అక్టోబర్ 1వ తేదీన సబ్‌స్టేషన్ నుంచి ముప్పవరం, పెరిదేపిలో విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు కాగిత రూపంలో కాకుండా మొబైల్‌లో వాట్సాప్ ద్వారా తెలియచేశారని నాయక్ తెలిపారు. కానీ ఆయా ఆదేశాలు సెప్టెంబర్ 19వ తారీఖునే జారీ చేసినట్లుగా ఉందని, నాయక్‌కు తెలియచేసింది అక్టోబర్1వ తేదీ అని తెలిపారు. వాట్సాప్‌లో వచ్చిన ఆర్డర్ ప్రకారం నాయక్ ఏఈని తాను కోరకుండానే ఎందుకు మార్చారో అని అడగగా తనను ప్రశ్నించే స్థాయి మీకు లేదంటూ అక్టోబర్ నెలకు జీతం నిలిపి వేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఈ ఇదే విధంగా గతంలో జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-11 అనే ఉద్యోగిని అకారణంగా కొట్టాడని తెలిపారు. లైన్‌మెన్ మీరావలి అనే ఉద్యోగిని కూడా నానా దుర్భాషలాడడం జరిగిందన్నారు. సెక్షన్‌లోని లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మ్యాన్‌లు, సహాయక లైన్‌మ్యాన్లు, షిఫ్ట్ ఆపరేటర్లు, మీటర్ రీడర్‌లను ఇలా ప్రతి ఒక్కరిపై మండల అధికారి అన్న హెూదాతో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని వారు మంత్రికి విన్నవించారు. ఏఈఈకి బదిలీ అయినప్పటికీ ఇక్కడే ఉంటూ పూర్తి స్థాయి జీతం తీసుకుంటూ పనిచేస్తున్న వారికి మాత్రం జీతం ఆపుతున్నాడన్నారు. సదరు అధికారి నుండి తమకు న్యాయం జరిపించాలని మంత్రిని సిబ్బంది కోరారు. స్పందించిన మంత్రి వెంటనే విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మంత్రి స్వామికి వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ సిబ్బంది

సుబ్బయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

సుబ్బయ్య మృతి పార్టీకి తీరని లోటు: మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

టిడిపి నాయకులు పెండ్యాల సుబ్బయ్య మృతి పార్టీకి తీరని లోటని మంత్రి స్వామి అన్నారు. జరుగుమల్లి మండ లంలోని చింతలపాలెంలో ఆదివారం పెండ్యాల సుబ్బయ్య దిశ దిన కర్మకు హాజరయ్యారు. సుబ్బయ్యకు మంత్రి స్వామి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జరుగుమల్లి మాజీ టిడిపి అధ్యక్షుడు నలమోతు వెంకటేశ్వర్లు, చింతలపాలెం సర్పంచి వేల్పుల హరిబాబు పలువురు టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళను అరెస్టు చేశారు. ఆమెవద్ద ఉన్న 4 బాటిళ్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం ఒంగోలు కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

బెల్టు షాపులకు మద్యం ఇస్తే లైసెన్సు రద్దు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని గ్రామాలలో ఎవరైనా బెల్టు షాప్‌లు నిర్వహించి అక్రమంగా మద్యం అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ తెలిపారు. అలాగే బెల్టు షాప్‌లకి మద్యం ఇచ్చే షాప్‌ల యొక్క లైసెన్సు కూడా రద్దు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-పొదిలి

మర్రిపూడి మండలం, గోసుకొండ అగ్రహారంలో ఆదివారం మద్యం గొలుసు దుకాణంపై దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఆరు క్వార్టర్ల సీసాలు, ఆరు బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. బెల్టు షాపులు నిర్వహణ అలవాటుగా ఉన్నవారిపై రౌడీషీట్‌లు తెరుస్తామన్నారు.

జిల్లా అభివృద్ధిపై సమగ్ర చర్చే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాలకు వెళ్లాల్సిందే. ఇంజినీరింగ్ పూర్తిచేసిన వారికి ఇక్కడ ఒక్క ఉద్యోగం కూడా లేదు. అలాంటి సంస్థలు లేవు. రోజువారీ పనులూ ఏడాది పొడవునా దొరక్క బేల్దారు పనుల కోసం ఇతర రాష్ట్రాలకు పోతున్నారు. ఇప్పటికీ ఏటా రెండు లక్షల మందికిపైగానే వలస పోతున్నారు. వీటిపై దృష్టిసారించాలి. ఉపాధి కోసం ప్రతిపాదించిన దొనకొండ, కనిగిరి వద్ద పరిశ్రమల కేంద్రాలను తెరపైకి తేవాలి. 2014లో అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం ప్రభుత్వం దొనకొండ వద్ద పరిశ్రమల కేంద్రాన్ని ప్రకటించింది. దీంతో పాటు అనేక ప్రాజెక్టులను అసెంబ్లీ సాక్షిగా వెల్లడించారు. ఒక్కటీ కార్యరూపం దాల్చలేదు.యుపిఎ హయాంలో ప్రకటించిన కనిగిరి నిమ్జ్ ఇప్పటికీ కలగానే మిగిలింది. రామాయపట్నం పోర్టుతో అనుసంధానం చేసి దీన్ని రూపకల్పన చేశారు. భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. తర్వాత వదిలేశారు. దొనకొండ వద్ద కూడా ఇదే పరిస్థితి. పరిశ్రమల స్థాపనకు చిత్తశుద్ధితో ప్రణాళికలు లేవు. ఇక ఇరిగేషన్‌కు సంబంధించి 1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలింది.గత ప్రభుత్వ హయాంలో హడావిడిగా దీన్ని నీళ్లులేకుండానే ప్రారంభించారు. ఇపుడు దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. మొన్ననే మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటించారు. రూ.2,500 కోట్లు నిధులు కావాలి. దీనిపై సమగ్ర చర్చ అవసరం ఉంది. మిగిలిని ఇరిగేషన్ ప్రాజెక్టులూ పెండింగులో ఉన్నాయి. నాగార్జునసాగర్ రెండోదశ ఏళ్ల తరబడి నిలిచిపోయింది.వీటిని పూర్తి చేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు, 15లక్షల మందికి తాగునీరు ఇవ్వచ్చు. కనిగిరి ప్రాంతంలో ఫ్లోరిన్ సమస్యకూ పరిష్కారం దొరుకుతుంది. సముద్రతీరం విస్తారంగా ఉంది. రామాయపట్నం పోర్టు చేపట్టారు. ఇపుడు అది నెల్లూరు జిల్లాలోకి వెళ్లింది. ఓడరేవు వద్ద గతంలోనూ పోర్టు చర్చ వచ్చింది. ఇక్కడ అవకాశాలను పరిశీలిస్తే ప్రకాశం, బాపట్ల జిల్లాలకు మేలు జరుగుతుంది. పొగాకు, పత్తి, మిర్చి, పండ్లతోటలు విస్తారంగానే ఉన్నాయి. వాటికి సంబంధించిన అనుబంధ పరిశ్రమలు పెట్టడానికి ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. సామాజిక అంశాలు చూస్తే అంతరాలు కొనసాగుతున్నాయి. దళితవాడల్లో అభివృద్ధి స్వల్పంగానే ఉంది. కనీస సౌకర్యాలకు దూరంగా వందలాది దళితవాడలు ఉన్నాయి.పేదల నివాస ప్రాంతాల్లో చేపట్టే పథకాలన్నీ ఓట్లను దృష్టిలో పెట్టుకునే ఉన్నాయి. ఈ తరహా ఆలోచనలు మారాలి. ఇలా అన్నివర్గాల ప్రజానీకం జీవన పరిస్థితులు మెరుగుపర్చాలి. ఇప్పటికే కేంద్రం వెనుకబడిన జిల్లాగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో డిఆర్‌సిలో జిల్లా సమగ్రాభివృద్ధిపైనే చర్చ సాగాలి. ఏంచేయాలనే కోణంలో చర్చ నడవాలి.ఆ దిశగా డిఆర్‌సి సాగుతుందని ఆశిద్దాం.

చీరాల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

నివారించి వ్యవసాయ భూములు కాపాడేందుకు చర్యలు చేపట్టాలని తీర్మానించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే పంట కాలువల్లోని గుర్రపుడెక్క, తూటికాడ తొలగించి సాగునీటిని ఇవ్వాలని కోరారు. వాడరేవు, పిడుగురాళ్ళ కొత్తబైపాస్ నిర్మాణంలో ప్రస్తుతం రాకపోకలకు సాగిస్తున్న అన్ని రహదారుల వద్ద బైపాస్- అండర్‌పాస్, సర్వీసు రోడ్లు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. చేనేత వత్తిలో ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా చేనేత పార్కు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. చేనేతల వద్ద పేరుకపోయిన ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆప్కో ద్వారా చర్యలు చేపట్టాలని కోరారు.

చీరాల పట్టణంలో గతంలో మంజూరై నిలిచిపోయిన కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. బాపట్ల, చీరాల పట్టణాల మధ్యలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి జిల్లా కేంద్రానికి శాశ్వత భవనాలు నిర్మాణం చేయడం ద్వారా రెండు పట్టణాలను సమాంతరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చీరాల పట్టణంలో అర్హులైన పేదలు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. భూమి కొనుగోలు చేసి పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు.జీవాలకు బీమా కల్పించడంతో పాటు సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన టీకాలను సకాలంలో ఉచితంగా వేసి పెంపకందారులను ఆదుకోవాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలని డిమాండ్ చేశారు. సభలో సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్. మజుందర్, చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు, బి. హరి ప్రసాద్, ఎం.అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యదర్శిగా ఎన్.బాబూరావు

సిపిఎం చీరాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా ఎన్. బాబూరావు తిరిగి ఎన్నికయ్యారు. శని, ఆదివారాల్లో స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సిపిఎం 11వ మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎం.వసంతరావు, బి.హరిప్రసాద్, జి.ప్రతాప్ కుమార్, కె.సుందర్, కె.రంగారావు, రేఖ, చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్.బాబూరావు

బోల్తా పడిన ఆటో

ఆగి ఉన్న కారును ఢీకొని ఆటో బోల్తా

నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి రన్వే మీద ఆదివారం ఆగి ఉన్న కారును ఆటో ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన బాలాజీ, స్వప్న, బ్రహ్మయ్య, శ్రీధర్‌లు ఆటోలో నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగిలిచర్లలోని దత్తాత్రేయ స్వామిని దర్శించుకొని తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో హైవేపై ఆగి ఉన్న కారును ఢీ కొట్టి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో ఒంగోలు తరలించారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ బి.మహేంద్ర పరిశీలించారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొమరోలు

అదృశ్యమైన కొమరోలు మండలం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆదెయ్య (78) శనివారం మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. మతిస్థిమితం లేని ఆదెయ్య పోరుమామిళ్లలో ఉన్న తన కుమార్తె వద్దకు వెళ్లాడు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి తెలుగు గంగా ప్రాజెక్ట్ కాలువలో గల్లంతయ్యాడు. ఆదెయ్య మృతదేహాన్ని గండ్లేరు జలాశయంలో శనివారం పోలీసులు గుర్తించారు. దర్యాప్తు అనంతరం ఆదెయ్య కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారని కుటుంబ సభ్యులు తెలిపారు.

సంగీతరావుకు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

రిటైర్డ్ హెచ్‌ఎం, బీసీస్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు జగన్నాథం సంగీతరావు 96 భౌతి కయానికి పలువురు సందర్శించి నివాళు లర్పించారు. ఆదివా రం సంగీత రావు నివాసంలో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ సంగీతరావు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నం ప్రసాదు, కాట్ర గడ్డ రమణయ్య, రావిపాటి రాంబాబు, ఎడ్లపల్లి రామబ్రహ్మం, సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, నాయ కులు టి.రామారావు, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, పూసపాటి వెంక టరావు, వైసిపి నాయకులు మన్నం శ్రీధర్, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ నాయకులు గొల్లపూడి వెంకట రావు, పరాంకుశం శ్రీనివాసమూర్తి నివాళులర్పించారు.

సంగీతరావుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

గుర్తుతెలియని మహిళ మృతి

ప్రజాశక్తి మద్దిపాడు

గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం.. మండల పరిధిలోని గ్రోత్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఈనెల 1వ తేదీన ఓ మహిళ తిరుగుతూ రాత్రి సమయంలో రోడ్డు పక్కన పడి ఉంది. గుర్తించిన హైవే పోలీసులు అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మహిళ వయసు సుమారు 50 నుండి 60 సంవత్సరాలు ఉండొచ్చని, ఆ మహిళను ఎవరైనా గుర్తుపడితే మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శివరామయ్య తెలిపారు.

9న సిపిఎం పట్టణ ద్వితీయ మహాసభ

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

సిపిఎం పట్టణ ద్వితీయ మహాసభ ఈనెల 9న జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపల్లెలోని మైనేని సీతారామయ్య కళ్యాణ మండపంలో మహాసభ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. సిపిఎం అఖిలభారత మహాసభల నేపథ్యంలో క్రింది స్థాయి వరకు మూడేళ్లకోసారి గత ఉద్యమాలను సమీక్షించుకొని నూతన కమిటీ ఎన్నిక, భవిష్యత్ కర్తవ్యాల రూపకల్పన చేసేందుకు మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజల సమస్యలపై తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య హాజరవుతారని తెలిపారు. రేపల్లె పరిధిలోని సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు హాజరు కావాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన మెజార్టీ ఇవ్వలేదని, ఎన్డిఎ పక్షాల మద్దతుతో కేంద్రప్రభుత్వం ఏర్పడినప్పటికీ గత ఆర్థిక విధానాలనే దూకుడుగా అమలు చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ల కోసం జమిలీ ఎన్నికలంటూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆరోపించారు. ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు సనాతన ధర్మం పేరుతో హిందూత్వ ఎజెండాను ప్రజలపై రుద్దుతుందని అన్నారు. ప్రజా ఉద్యమాలు, పౌర హక్కులను కాలరాసేందుకు కొత్త న్యాయచట్టాలను తెచ్చిందని అన్నారు. రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రాంతీయ పార్టీలను బెదిరిస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తుందని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ఎపికి బిజెపి ద్రోహం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో వైసిపిని ఓడించి అధికార పగ్గాలు చేపట్టిన తెలుగుదేశం కూటమి ఇచ్చిన హామీల అమలుకు పూనుకోలేదని అన్నారు. ప్రజలపై విద్యుత్ ట్రూప్ ఛార్జీల భారం వేస్తున్నారని అన్నారు. సిపిఎస్ రద్దుపై వెనుకడుగు వేస్తున్నదని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టడాన్ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించి అధికారంలోకి వచ్చాక అమలుకు పూనుకోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కేంద్రం వివక్షత చూపుతున్నదని అన్నారు. రాజధాని నిర్మాణానికి గ్రాంట్ ఇవ్వకుండా అప్పుతో సర్దుకోమంటున్నదని అన్నారు. తమ మద్దతుతో కేంద్రం నడుస్తున్నప్పటికీ విభజన హామీలు అమలు చేయించటంలో టిడిపి మెతక వైఖరి అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతూ మత ఎజెండా ముందుకు తెస్తున్నదని ఆరోపించారు. మతోన్మాదుల ఉచ్చులో పడకుండా ప్రజాసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. నిధులు రాబట్టడం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరారు. నిరంతరం ఉద్యమ బాటలో ఉండే సిపిఎం పట్టణ ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నేతలు కె ఆగస్టిన్, కె రమేష్, జి దానియేలు, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దాత

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు, ఇంకొల్లు మండలాల్లోని ఆశ్రయ వృద్ధాశ్రమాలను ఫ్రెండ్స్ హెల్ప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం సందర్శించారు. ఆశ్రమాల పనితీరును గమనించి రెండు ఆశ్రమాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రతినెలా రూ.10వేల విలువైన నిత్యావసర వస్తువులు అందిస్తామని సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రతినిధులు దుర్గా, అనిల్, ఆశ్రమ నిర్వాహకులు భవనం జయలక్ష్మి, సాయి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న శివచంద్రకుమార్

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్తహీనత సమస్యతో బాధపడుతున్న కటారపు ప్రసన్న (28)కు అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో బాధిత కుటుంబ సభ్యులు రోటరీ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావును సంప్రదించారు. దీనిపై స్పందించిన ఆయన వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వినుకొండ శివచంద్ర కుమార్(55)ను రక్తదానానికి ప్రోత్సహించి రక్త దానం చేయించారు. కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, వై రమేష్ బాబు పాల్గొన్నారు. ఇప్పటివరకు రోటరీ ఆధ్వర్యంలో 434 సార్లు రక్తదానం చేయించిన మురళీ సుధాకరరావు సేవలను రోటరీ అధ్యక్షులు చెప్పిడి వీరయ్య ప్రశంసించారు.

బాపట్ల వాసికి చిత్రకళ పాణి అవార్డు

ప్రజాశక్తి - బాపట్ల

అవార్డు గ్రహీత ఉమామహేశ్వరరావు

శృతి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రాచీన భారత ఆర్ట్ ఎగ్జిబిషన్, ఒంగోలు ఆర్ట్ ఫెస్ట్ 2024 సౌజన్యంతో ఈనెల 3న నిర్వహించిన ప్రాచీన చిత్రకళా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి చిత్ర కళా పాణి అవార్డును బాపట్లకు చెందిన ఎ ఉమా మహేశ్వరరావు కైవసం చేసుకున్నట్లు బాపట్ల ఆర్ట్ అకాడమీ నిర్వాహకులు జి వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. పురాతన బౌద్ధారామ చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరించిన ఉమామహేశ్వరరావు ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు అవార్డుతో పాటు రూ.2500 నగదు పారితోషకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపట్లకు చెందిన పలువురు చిత్రకారులు ఉమామహేశ్వరరావును అభినందించారు.

ఉమామహేశ్వరరావు గీసిన బౌద్ధారామ కళా చిత్రం

టిడిపి నాయకులు అక్కయ్య చౌదరి మృతి

ప్రజాశక్తి - కారంచేడు

అక్కయ్య చౌదరి (68)

తెలుగుదేశం సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి (68) ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతి పట్ల న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్కయ్య చౌదరి మరణం చాలా బాధాకరమని తెలిపారు. ఆయన మృతి తెలుగుదేశంకు, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. తెలుగుదేశం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంకు అక్కయ్య చౌదరి చేసిన కృషిని ఏలూరి కొనియాడారు. అనునిత్యం ప్రజల పక్షాన పనిచేసిన వ్యక్తిగా అక్కయ్య చౌదరి కారంచేడు టిడిపి శ్రేణుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రైతుల అభ్యున్నతికి పనిచేశారని అన్నారు. మండల అభివృద్ధిలో అక్కయ్య చౌదరి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలుగుదేశం స్థాపించిన నాటి నుండి ఆ పార్టీలో కొనసాగుతూ కారంచేడులో టిడిపి అభివృద్ధికి ఎంపీపీగా, పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, కారంచేడు పిఎసిఎస్ అధ్యక్షులుగా సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కారంచేడు ఎంపిటిసిగా అక్కయ్య చౌదరి పనిచేస్తున్నారని అన్నారు. అక్కయ్య చౌదరి మృతి విషయం తెలియడంతో పర్చూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న కార్యకర్తలు కారంచేడులోని అక్కయ్య చౌదరి నివాసానికి చేరుకొని ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు.

నివాళులర్పిస్తున్న తెలుగుదేశం నాయకులు

విద్యార్థులకు పరుపులు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జివికెసి స్వామి దయానంద సేవాశ్రమం నందు గల విద్యార్థులకు పట్టభద్రుల సంఘం పిలుపు మేరకు పూర మస్తానరావు, శివరాజకుమారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకు 40పరుపులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మస్తానరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత, సమయ భావం పెంపొందించు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మస్తానరావు సేవలను కొనియాడారు. చీరాలలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు ఉచిత భోజనం మధ్యాహ్నం సమయంలో పంపిణీ చేయుటం గొప్ప విషయమని అన్నారు. ఇచ్చట ఉన్న బాలుర నిమిత్తం కోరగానే 40పరుపులు దాతల సహకారంతో ట్రస్టు ద్వారా సేకరించి పంపిణీ చేసినట్లు తెలిపారు. విశ్రాంత ప్రిన్సిపాల్ కుమారి నాగమాంబ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దాతలు అందజేసిన సహకారంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. సంఘం కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని వేల మందికి విద్యాబోధన చేసిన నాగబాబుకు, నిరంతరం సేవలో ఉండే మస్తానరావు, శివరాజకుమారికి ధన్యవాదలు తెలిపారు. ఈ సందర్భంగా పరుపులతో పాటు పెన్నులు, ఎరేజర్లు, షార్ప్‌నర్లు పంపిణీ చేశారు. పిల్లలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు దిలీప్ కుమార్, మస్తాన్‌రెడ్డి, పూల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు శ్రీమన్నారాయణ, సుబ్బారావు, లలిత, సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ, వీరమ్మ కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరుపులు అందజేసిన ట్రస్టు ప్రతినిధులు

బహుమతులు అందుకుంటున్న సందీప్ స్కూల్ విద్యార్థులు

కరాటే ప్రథమ స్థానం

ప్రజాశక్తి - చీరాల

జెకె గోజుర్యు కరాటే ఆధ్వర్యంలో విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 23వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ కటా విభాగంలో చీరాల సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు షేక్ ముస్తకీం, పి భార్గవ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. జూనియర్ కటా విభాగంలో షేక్ అబ్దుల్ కలాం ప్రథమ స్థానం సాధించాడు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తుళ్లూరి వెంకటేశ్వర్లు (టివి) మాట్లాడుతూ నేటి తరం విద్యార్థినీ, విద్యార్థులు శరీర ధారుఢ్యాన్ని పెంపొందించే యుద్ధ కళల యందు తప్పనిసరిగా శిక్షణ పొందాలని తెలిపారు. బాలికలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలని సూచించారు. స్కూల్ ప్రిన్సిపల్ జి లావణ్య విజేతలను, కరాటే ఇన్‌స్ట్రక్టర్ ఎన్ శివప్రసాద్‌ను ప్రశంసించారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఎపి అండ్ టిఎస్ చీఫ్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్ విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 9నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ జెఇ ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్కరణలో భాగంగా పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో సర్క్యూట్ బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందువలన మూడు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

అభివృద్ధి ఏదీ..?

- పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టు
- తాగు,సాగునీటికి ఇక్కట్లు
- కలగానే జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు
- ప్రజలకు తప్పవని వలసలు
- అభివృద్ధికి దూరంగా యర్రగొండపాలెం నియోజకవర్గం

వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో నియోజకవర్గ ప్రజల్లో కోటి ఆశలు రేకెత్తుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు. రైతులు, నిరుద్యోగులు, పేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు కొందరు వ్యవసాయం చేయడమే మానుకున్నారు. నిరద్యోగులు ఉద్యోగ బాట వెతుక్కుంటూ సుదూర ప్రాంతాలకు వెళ్లారు. కూలీలు వలసల పైనే ఆధార పడ్డారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వంలోనైనా తమ బతుకులు మారుతాయని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో ఐదు మండలాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ. 15 కోట్ల ఉపాధి నిధులు మంజూర య్యాయి. మరే ఇతర పనులు జరగలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మారాయి. ఫలితంగా ప్రజలకు వలసబాట తప్పడం లేదు.

అభివృద్ధిలో వెనుకబాటు..

జిల్లా పశ్చిమ ప్రాంతంలోని యర్రగొండపాలెం నియోజక వర్గంలో అభివద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. 2009లో యర్రగొండపాలెం ఎస్సి నియోజకవర్గంగా ఏర్పడింది. ఇక్కడ అపారమైన ఖనిజ సంపద ఉంది.ముగ్గు గనులు అధికంగా ఉన్నాయి. బత్తాయి, బొప్పాయి వాణిజ్య పంటలు అధికంగా పండుతాయి. అయినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంది.

వలస వెళ్తున్న కూలీలు

ముగ్గు గనులపై శ్రద్ధఏదీ..

యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల మండలాలు నల్లమల అడవికి ఆనుకొని ఉన్నాయి. ఈ మండలాల పరిధిలోని నల్లమల అడవిలో ముగ్గు గనులు, వనరులు పుష్కలంగా ఉన్నాయి. ముగ్గు గనులను అభివృద్ధిలోకి తీసుకొచ్చిన దాఖలాలు లేవు. ఇక్కడి ముగ్గు రాయి అంతా రహస్యంగా కడప ప్రాంతానికి తరలుతోంది. ముగ్గు గనులను అభివృద్ధి చేస్తే యువతకు ఉపాధి దొరుకుతుంది.

కలగానే జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు..

నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో బత్తాయి, బొప్పాయి తదితర వాణిజ్య పంటలు పుష్కలంగా పండుతున్నాయి. ఈ ప్రాంతా బత్తాయి, బొప్పాయి ఇతర రాష్ట్రాలకు సైతం ఎగుమతులు అవుతున్నాయి. ఈ ప్రాంతంలో పండిన బత్తాయిలో పోషక విలువలు పుష్కలంగా ఉంటాయని దేశంలోనే మంచి పేరు ఉంది. అయితే ఈ ప్రాంతంలో పండిన పంటలను దృష్టిలో పెట్టుకొని జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని 2019లో అప్పటి వైసిపి ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిందే తప్ప పట్టించుకున్న దాఖలాలు లేవు. జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి దొరుకుతుంది.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మాయం..

గత టిడిపి ప్రభుత్వ పాలనలో త్రిపురాంతకం మండలంలోని గణపవరం ప్రాంతానికి ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేసింది. ఈ యూనిట్ నెలకొల్పితే సుమారు 3.500 మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా ఉపాధి కలిగేది. మరో 3500 మంది రైతులకు పరోక్షంగా ఆదాయం వచ్చేది. ఇక్కడ మంజూరైన ౦ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థానిక నేతలు ఏర్పాటు చేయకుండా అశ్రద్ధ చేశారు. దీంతో కొందరు రాజకీయంగా తమ పలుకుబడిని ఉపయోగించి ఆ యూనిట్‌ను అద్దంకికి తరలించారు. దీంతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కరువైంది.

పూర్తికాని నీటి వనరులు..

వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువ ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని 64 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు టన్నెల్‌లను జాతికి అంకితం చేశారు. తీగలేరు కాలువ అంతా మరమ్మతులకు గురైంది. టి-5 కాలువ నిర్మాణం జరిగితే పుల్లలచెరువు మండలంలో 11,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అది కూడా కాగితాలకే పరిమితమైంది.

నిత్యం వలసలే..

పాలకులు మారుతున్నా ఈ ప్రాంత వాసులకు ఉపాధి కోసం వలసలు తప్పడం లేదు. స్థానికంగా పది మందికి ఉపాధి కల్పించే పరిశ్రమ ఏదీ లేకపోవడంతో వలసలు అధికంగా ఉంటున్నాయి. గత్యంతరం లేక ప్రతియేటా 25 వేల మంది వరకూ వలసబాట పడుతున్నారు.

కూటమి ప్రభుత్వంపై గంపెడు ఆశలు

పి జాషువ, యర్రగొండపాలెం

గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. వలసలు అధికమ య్యాయి. రైతులు ఇబ్బందులు పడ్డారు. నిరుద్యోగం పెరిగిపోతుంది. అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఆ వనరులను సద్వినియోగం చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుందని ఆశగా ఉన్నాం.

పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

తోంట్ల మస్తాన్‌రెడ్డి, నాయుడుపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ముగ్గు గనులు, బత్తాయి, బొప్పాయి తదితర వాణిజ్య పంటలు విస్తారంగా ఉన్నాయి. ముగ్గు పరిశ్రమను, జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలి. తద్వారా నిరుద్యోగులు, పేదలకు ఉపాధి దొరుకు తుంది. రైతులు కూడా ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు.

పాలకులు దృష్టి పెట్టాలి

గర్నెపూడి సీమోను, యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎఎంతైనా ఉంది. కేవలం అధికారంలోకి రావడం, పుణ్యకాలాన్ని పూర్తి చేసుకొని వెళ్లడం తప్పా ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. ఫలితంగా ప్రజలు నిత్యం వలసలపై ఆధారపడి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

తాగునీటి కోసం ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో రోజురోజుకు దాహం కేకలు అధికమవుతున్నాయి. గుప్పెడు నీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఉన్న నాలుగు డీప్‌బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించినా ఉపయోగం లేకుండా పోయింది.కాలనీలో మొత్తం 80 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వారంతా పేదలే. నిత్యం కూలీ, నాలీ చేసుకొని జీవనం సాగిస్తునాఉ. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వ్యవసాయ పనులు చేసుకొని సాయంత్రం ఇంటికి వస్తారు. ఆ సమయంలో నీరు లేక నానా అవస్థలు పడుతున్నారు. కాలనీకి దూరంగా ఉండే పొలాల్లోకి వెళ్లి రాత్రులందు బిందెలతో నీళ్ల తెచ్చుకుంటున్నారు. గతంలో నాలుగు ట్యాంకర్ల ద్వారా కాలనీకి మంచినీటి సరఫరా చేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్థాంతరంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో కాలనీకి సమీపంలోని డీప్‌బోరు నుంచి గతుకుతు వస్తున్న నీటి కోసం మహిళలు నిరీక్షిస్తున్నారు. బిందె నిండడానికి గంట సమయం పడుతుందని మహిళలు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు వేయించి మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు విద్యుత్ దీపాలు వేయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత వాటి ఊసే పట్టించుకోవడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ పాలకులకు, అధికారులకు మంచినీటి సమస్యను తెలియజేసినా పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక ఆదివారం పొలం పనులకు పోయి వచ్చిన తర్వాత ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి, లక్ష్మి, విశ్రాంతమ్మ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయం

- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు
- 6న ఒంగోలులో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలనే ధ్యేయంతో ఒంగోలు నగరంలోని ఏ1 ఫంక్షన్ హాలులో ఈనెల 6న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. గతంలో ఉద్యోగాలు కావాలని సుమారు 500, 600 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. టెక్ మహీంద్రా, అదానీ, టెలీ ఫెర్‌ఫ్రర్మెన్స్, కనెక్ట్, అపోలో సదర్ ల్యాండ్ లాంటి 40 కంపెనీలకు చెందిన ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరై సుమారు 1000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. 2020- 2024 మధ్య కాలంలో టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బిటెక్, ఫార్మా చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హత పత్రాలతో మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగాలు పొందాలని ఆయన సూచించారు. ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మరిన్ని వివరాలకు 9703768078, 9856569999, 9615555567 సెల్ నెంబర్లను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి - చీరాల

చీరాల రోటరీ మరియు ఇన్నర్ వీల్‌క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనంలో యువజన వారోత్సవాలలో భాగంగా ఆదివారం డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 220 విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. గుర్రం రాఘవరావు డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భాన ఎకుమారి, రూపాదేవి, నవాజ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఉత్తమ

నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

ప్రదర్శన చేసిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, వలివేటి మురళీకష్ణ, పోలుదాసు రామకష్ణ, దోగుపర్తి వెంకటసురేష్, డాక్టర్ ఐ.బాబూరావు, గుర్రం రాఘవరావు,చీరాల కష్ణమూర్తి, బత్తుల బ్రహ్మారెడ్డి, మామిడాల శ్రీనివాసరావు, జివై.ప్రసాద్, టి.లక్ష్మీ ప్రతాప్, కె.ఆంజనేయులు, జాలాది కష్ణ,చుక్కా శ్రీనివాసరావు, సుభాషిణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

రూ.కోట్లు ఖర్చుపెట్టినా నిరుపయోగం

• యధావిధిగా కొనసాగుతున్న రైల్వే గేటు • రెండు గ్రామాల ప్రజలకు తప్పని ఇబ్బందులు

చిన్న పులివర్రు కాలువ రైల్వే గేటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రైల్వే శాఖ ఎక్కడికి కక్కడ ఖర్చులు తగ్గించుకునేందుకు రైల్వే గేట్లు మూసివేసి దానికి అనుగుణంగా అండర్ టెన్నల్ రహదారులను ఏర్పాటు చేసింది. దీనివలన రైల్వే శాఖకు ఖర్చు తగ్గటమే కాక ప్రమాదాలు కూడా నివారించవచ్చనే దృక్పథంతో శ్రీకారం చుట్టారు. అయితే అండర్ టెన్నల్ విధానం డెల్టా ప్రాంతంలో మాత్రం ఫలితం లభించలేదు. ఈ విధానం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సక్సెస్ అయినప్పటికీ డెల్టా ప్రాంతంలో మాత్రం రూ.కోట్ల ఖర్చు చేసి నిర్మించిన టెన్నల్స్ నిరుపయోగం అయ్యాయి. ఈ విధంగా గేట్లు మూసి వేయడంతో ఒక్కో గేటుకు ముగ్గురు సిబ్బంది చొప్పున దాదాపు నెలకు రూ.2లక్షల వరకు ఖర్చు మిగులుతుంది. ఈ విధానం తెనాలి నుండి రేపల్లె రైలు మార్గంలో మూడు ప్రాంతాల్లో టెన్నల్స్ నిర్మించారు. వీటిలో ప్రధానమైనవి భట్టిప్రోలులోని చిన్న పులివర్రు వెళ్లే కాలువ కట్ట రైల్వే గేటు, వేమూరు మండలం బూతుమిల్లి గ్రామానికి వెళ్లే రైల్వే గేటు, చినరావూరు గ్రామ సమీపంలో పంట పొలాలకు వెళ్లే డొంకకు సంబంధించిన రైల్వే గేటులను మూసివేసేందుకు టన్నల్స్ నిర్మించారు. ఒక్కొక్క టెన్నల్‌కు రూ.కోటికిపైగా అప్పట్లో ఖర్చు చేశారు. నాలుగేళ్ల క్రితం నిర్మించిన ఈ టన్నెల్స్ పంట పొలాలకు సాగునీరు విడుదలైన దగ్గర నుండి కోతలు పూర్తయ్యేవరకు నీటితో నిండిపోయి ఉంటాయి. ఆదమరిచి ఎవరైనా ఈ టెన్నల్లో దిగితే అంతే సంగతులు. మునిగి పోవాల్సిందే. అంతేకాక రైతులు ట్రాక్టర్ల ద్వారా పంట ఉత్పత్తులను, ఎండు గడ్డిని తరలించడానికి ఈ టన్నెల్ ప్రయోజనకరంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయి. దీంతో రైల్వే అధికారులు ఈ టెన్నాల్స్‌ను పూర్తిగా నిలువుదల చేసి రాకపోకలు నిరోధించారు. రూ.కోట్లు ఖర్చు చేసినప్పటికీ రైల్వే గేట్లకు సిబ్బందిని యధావిధిగా కొనసాగించక తప్పడం లేదు. ఇదిలా ఉండగా నిరుపయోగమైన ఈ టెన్నల్స్ స్థానంలో భట్టిప్రోలు – వెల్లటూరు మార్గంలోనే రైల్వే గేటు వద్ద నుండి ఉత్తరం వైపుగా రైల్వే ట్రాక్ ప్రక్కనున్న రైల్వే పోరంబోకు స్థలంలో నుండి రహదారిని ఏర్పాటు చేశారు. వెల్లటూరు ఛానల్‌పై నూతన వంతెన నిర్మిస్తే టెన్నాల్స్‌తో పని లేకుండా గేటు మూసివేసి రైతులకు ఇబ్బంది లేని విధంగా రాకపోకలు కొనసాగించాలనే భావనలో రైల్వే అధికారులు ఉన్నట్లు తెలిసింది. ఇది అమలు జరిగితే చినపలివర్రు కట్టపై ఉన్న రైల్వే గేటును మూసివేసినప్పటికీ రైతులకు ఇబ్బంది లేకుండా రాకపోకలు కొనసాగుతాయి. కానీ వేమూరు మండలం బూత్మిల్లి గ్రామం వద్ద టెన్నల్ ప్రాంతంలో గేటును మూసివేస్తే మరో ప్రత్యామ్నాయ మార్గం అధికారులకు కనిపించడం లేదు. దీంతో ఆ ప్రాంతంలో కూడా ఏ విధంగా స్పందించి ప్రజల రాకపోకలకు ఏర్పాట్లు చేస్తారో చూడాల్సి ఉంది.

నీటితో నిండిపోయిన అండర్ టెన్నల్ రహదారి

బీచ్‌లో డ్రోన్లతో పర్యాటకులకు భద్రతా ఏర్పాట్లు

బీచ్‌లో డ్రోన్ల పనితీరు పరిశీలిస్తున్న డిఎస్‌పి రామాంజనేయులు

ప్రజాశక్తి - బాపట్ల

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈనెల 15న సూర్యలంక సముద్ర తీరం బీచ్‌కు వచ్చే పర్యాటకులకు అవసరమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని డిఎస్పి రామాంజనేయులు తెలిపారు. సూర్యలంక బీచ్ వద్ద డ్రోన్ ఫ్లయింగ్ ఏర్పాటు చేసి వాటి పని తీరును పరిశీలించారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సముద్రతీరంలో ఏం జరుగుతుందో డ్రోన్లతో వీక్షణ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చు లక్షలాది మంది పర్యాటకులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా డ్రోన్ల ద్వారా పరిశీలిస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని తెలిపారు. డ్రోన్లు ఎంతగానో సహాయ పడతాయని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని డ్రోన్ల విధానాన్ని సూర్యలంక బీచ్‌లో ప్రవేశపెట్టామని తెలిపారు. కార్తీక మాసం పూర్తయ్యే వరకు సూర్యలంకలో ప్రతి నిత్యం పోలీసుల ప్రత్యేక గస్తీ కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా బీచ్‌కు విచ్చేసిన పర్యాటకులు సూర్యలంక బీచ్‌లో ఫ్రెండ్లీ పోలీస్ విధానం కొనసాగుతుందని పోలీసులతో సెల్ఫీలు దిగారు.

బీచ్‌లో పరిశీలనకు ఎగురవేసిన డ్రోన్ కెమేరాలు

విలక్షణ నటుడు పిఎల్ నారాయణ

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగు నాటక రంగ ఖ్యాతిని దేశవ్యాప్తంగా ప్రజ్వలింప చేసిన సినీ నటులు పిఎల్ నారాయణ చిత్రరంగంలో సైతం తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారని సాహితీ భారతీ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. సినీ నటులు పిఎల్ నారాయణ 26వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో పట్టణంలోని జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో ఆదివారం పిఎల్ నారాయణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వర్మ మాట్లాడుతూ పిఎల్ నారాయణ బాపట్ల వాసి అని, వారి కుటుంబీకులు 'రామకృష్ణ లంచ్ హోమ్' అనే హోటల్ నిర్వహించే వారని అన్నారు. తెలుగు, తమిళ భాషల్లో 300 సినిమాల్లో నటించి కళా హృదయులను అలరింప చేశారని అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మద్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ పిఎల్ నారాయణ తెలుగు నాటక రంగంలో ఒక ప్రభంజనాన్ని సృష్టించారని అన్నారు. ఏ పాత్రలో నటించిన ఆ పాత్రకు ప్రాణప్రతిష్ట చేసేవారని అన్నారు. పిఎల్ నారాయణ బాపట్లకు చెందిన వారు కావడం బాపట్లకు గర్వకారణమని ప్రశంసించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ యజ్ఞం సినిమాలో పిఎల్ నారాయణకు ఉత్తమ సహాయ నటునిగా జాతీయ పురస్కారం లభించిందని అన్నారు. నాలుగు నంది అవార్డులు ఆయనను వరించాయని గుర్తు చేశారు. 'అర్ధరాత్రి స్వాతంత్ర్యం' అనే సినిమాకు ఉత్తమ సంభాషణల రచయితగా నంది అవార్డు లభించిందని అన్నారు. 'ఊరేగింపు' అనే సినిమాకు దర్శకత్వం వహించారని పేర్కొన్నారు. 'రేపటి పౌరులు' చిత్రంలో నటనకు పిఎల్ ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారని అన్నారు. కార్యక్రమంలో సాహితీ భారతి నిర్వాహకులు ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, వువ్వాడ వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాళిదాసు పాల్గొన్నారు.

పిఎల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

కార్తీక మాస ఏర్పాట్లను పరిశీలించిన సిఐ

కార్తీక పుణ్యస్నానాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - అద్దంకి

కార్తీక మాసం సందర్భంగా మండలంలోని మణికేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను సిఐ పి కృష్ణయ్య ఆదివారం పరిశీలించారు. ఆలయం వెలుపల, గుండ్లకమ్మ నదీ, పరిసర ప్రాంతాలు, స్నాన ఘట్టాల వద్ద బద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, దేవాదాయ శాఖ అధికారులను సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కరిముల్లా, అంజయ్య, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న మేరుగ చందన్‌నాగ్

వైసిపి నాయకుడు వినోద్ మృతి

ప్రజాశక్తి - వేమూరు

చాగలమర్రి వినోద్ (31)

మండలంలోని బేతేలు పురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చాగలమర్రి వినోద్ (31) రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. బేతేలుపురం గ్రామం నుండి తెనాలికి ఆటో తోలుతూ వెళుతుండగా వైకుంఠపురం వద్ద డివైడర్‌ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో వైద్య చికిత్స నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహానికి వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేరుగ చందన్ నాగ్ పూల మాల వేసి నివాళులర్పించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఏడుకొండలు, మోహన్ పాల్గొన్నారు.

గుండ్లకమ్మలో బయట పడ్డ మృతదేహం

ప్రజాశక్తి అద్దంకి

గుండ్లకమ్మ నదిలో అనుమానస్పదంతో యువకుడు దూకి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం తెలిసిందే. అయితే ఆ యువకుని మృత దేహం ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక మెరైన్ టీంలను రంగంలోకి దింపింది. మెరైన్ పోలీస్ టీం గుండ్లకమ్మ నదిలో మృతదేహం కోసం గాలిస్తుండగా తిమ్మాయపాలెం సమీపంలోని ఓల్డ్ దర్శి రోడ్డులోని గుండ్లకమ్మ వద్దున మృతుడు దుర్గాప్రసాద్ మృతదేహం చిల్ల చెట్లల్లో ఇరుక్కుపోయింది. ఆ మృతదేహాన్ని మెరైన్ టీంతో అద్దంకి పోలీసులు బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

పోస్టర్ ప్రదర్శిస్తున్న ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు

మాదిగల ఆత్మీయ సభ

ప్రజాశక్తి- కారంచేడు

ఈనెల 11న ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభను జయప్రదం చేయాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య కోరారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమాన్ని తొలిసారి ప్రారంభించిన ప్రకాశం జిల్లాకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక నేత మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. గత 30ఏళ్లలో అనేక పోరాటాల ఫలితంగా సుప్రీం కోర్టు రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తొలిసారి ఒంగోలు వస్తున్న సభకు మాదిగలు హాజరు కావాలని కోరారు. వర్గీకరణ అమలైతే పొందే ప్రయోజనాలు వివరిస్తారని తెలిపారు. గతంలో 2004వరకు రాష్ట్రంలో ఆర్డినెన్స్ రూపంలో అమలైన రోజులను గుర్తు చేసుకున్నారు. యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు హాజరు కావాలని కోరారు. మండలంలోని కారంచేడు, కుంకలమర్రు గ్రామంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పునీత్, జకరయ్య, యోహన్ పాల్గొన్నారు.

చినిగిన నోట్లు ఎక్కడ చెల్లుబాటువుతాయంటే...

ప్రజాశక్తి - అద్దంకి

ఇటీవల వ్యాపారస్తులకు రూ.10 నోట్లు విరివిగా మార్కెట్లో దొరకడం లేదు. కారణం తెలియదు కానీ వ్యాపారస్తులు ఎక్కువగా రూ.10 చిల్లర కోసం బ్యాంకుల నుండి చిల్లర సేకరిస్తున్నారు. దేవాలయాల్లో భక్తులు సమర్పించిన కానుకల్లో చిల్లర ఎక్కువగా ఉంటుందనే అవగాహనతో చిల్లర కోసం వెతుకుతున్నారు. రూ.10 నాణ్యాలు ఎక్కువగా మార్కెట్లో కనిపిస్తున్నాయి. ప్రతి షాపు వద్ద రూ.10 నాణ్యం స్వీకరిస్తున్నట్లు గోడపత్రిక అంటించి ఉంటారు. కొందరు వ్యాపారులు మాత్రం రూ.10 నాణ్యాలను స్వీకరిస్తున్నారు. మరి కొంత మంది వ్యాపారులు తీసుకోవడం లేదు. చిల్లర అధిక డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు. నిత్యం ప్రజలు ఏదో ఒక అవసరాలకు ప్రయాణాల్లో, ఏవైనా వస్తువులు కొన్నప్పుడు, కొన్నిసార్లు పాడైన, మాసిన, చినిగిన నోట్లు వస్తుంటాయి. ఆ నోట్లు ఎలా ఉన్నాయో చూసుకోకుండానే మనం జేబులో పెట్టేసుకుంటాం. తర్వాత ఆ చినిగిన నోట్లను తిరిగి ఎక్కడైనా ఇద్దామనుకున్నా వాటిని తీసుకోవడానికి ఎవరూ ఇష్టపడటంలేదు. అలాగే మన జేబులో ఉన్న మంచి నోట్లు కూడా కొన్నిసార్లు నలిగి పాడవుతుంటాయి. వాటిని ఏం చేయాలో అర్థమవ్వక, వేరే మార్గం లేదనుకొని వాడకుండా వదిలేస్తాం. నిజానికి ఇలాంటి నోట్లను మనం సులభంగా మార్చుకోవచ్చు. అందుకు రెండు మార్గాలు

ఉన్నాయి. అవే బ్యాంకులు, రిజర్వ్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయాలు. అయితే బ్యాంకులు మీరిచ్చిన అన్ని నోట్లను మార్చివ్వవు. అందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి.

చినిగిన నోట్ల మార్పుకు నిబంధనలు

రూ.1, రూ.2, రూ.5 నోట్లు ఉంటే అవి రెండు కన్నా ఎక్కువ ముక్కలుగా ఉండకూడదు. వాటిపై అక్షరాలు కూడా స్పష్టంగా కనిపించాలి. రూ.10, రూ.20, రూ.50, రూ.100 నోట్లు కూడా రెండు కన్నా ఎక్కువ ముక్కలుగా చినిగిపోకూడదు. ఇలా మీరు 20నోట్ల వరకు, వాటి విలువ రూ.5వేలకు మించకుండా బ్యాంకులో బదిలీ చేసుకోవచ్చు. అప్పుడు బ్యాంకు అధికారులు ఒక రిసీట్ ఇచ్చి ఆ తర్వాత డబ్బులు ఇస్తారు. వాటికి ఎలాంటి ఛార్జీలు విధించరు. నోటుపై గీతలు, బొమ్మలు, రంగులు ఉంటే వాటిని చెలామణి చేయకూడదు. కానీ ఇలాంటి నోట్లను మనం బయట చాలానే చూస్తుంటాం. ఒకవేళ మీకు అలాంటి నోట్లు కనిపిస్తే మీ దగ్గర్లో ఉండే బ్యాంకుల్లో ఉచితంగా బదిలీ చేసుకోవచ్చు. సహజంగా మార్కెట్లో కొంత మంది వ్యాపారులు అవగాహన లేని యువత నోట్లపై పే, పెయిడ్, రిజెక్ట్ అనే పదాలు రాస్తూ ఉంటారు. ఈ నోట్లను అధికారులు స్వీకరించరని రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఉద్దేశపూర్వకంగా చించిన నోట్లను మార్పు చేయడానికి వీలు కాదు. అయితే నోట్లను కావాలని చించినట్లు నిరూపించడం కూడా అంత ఈజీ కాదు. చినిగిన నోటులోని పెద్ద ముక్క, ఆ నోటు మొత్తం వైశాల్యంలో 50శాతం కన్నా ఎక్కువ ఉండాలి. ఇలా ఉంటే నోటు పూర్తి విలువను మీకు తిరిగి చెల్లిస్తారు. నోటు ముక్క 50శాతం కన్నా తక్కువగా ఉంటే మీరు కొత్త నోటు పొందలేరు. (రూ.20నోట్ల వరకు మాత్రమే), రూ.50 అంతకన్నా విలువైన నోట్లు చినిగిపోయి. అందులో ఓ ముక్క మాత్రమే మీ దగ్గర ఉంటే. ఆ నోటు ముక్క, ఆ నోటు మొత్తం వైశాల్యంలో 80శాతం కంటే ఎక్కువగా ఉండాలి. అలా ఉంటేనే మొత్తం విలువను చెల్లిస్తారు. ఒకవేళ నోటు ముక్క వైశాల్యం 40నుండి 80శాతం మధ్య ఉంటే సగం విలువనే ఇస్తారు. 40శాతం కన్నా తక్కువ వైశాల్యంతో గాని నోటు ముక్క ఉంటే దానిని మార్చిడికి అంగీకరించరు. ప్రజలు ఇది స్పష్టంగా అవగాహనతో ఉండాల్సిన అవసరం ఉంది.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - వేమూరు

2021కి ముందు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎంఎల్‌సి ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సూచించారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల పట్టబద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. పట్టబద్రులను ఓటర్లుగా చేర్పించాలని కోరారు. కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యరీగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఓటరుగా నమోదు అవ్వడానికి మరో మూడు రోజులే సమయం ఉందని తెలిపారు. పట్టభద్రులు, ఉద్యోగస్తులు త్వరగా ఓలు నమోదు చేసుకోవాలని కోరారు. నూరు భాషా సంఘం మద్దతు తెలిపడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ పాల్గొన్నారు.

బాలికపై లైంగిక వేధింపులు

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - వేటపాలెం

పదో తరగతి చదువుతున్న బాలికపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డ సంఘటన మండలంలోని దేశాయిపేట పంచాయితీ ఆమోదగిరి పట్టణంలో చోటుచేసుకుంది. అమోదగిరి పట్టణంలో ట్యూషన్ సెంటర్ నడుపుతున్న ఆవుల వెంకట ప్రసాద్ తన దగ్గర విద్య నభ్యసిస్తున్న 10వ తరగతి బాలికను నెల రోజుల నుండి ఒంటరిగా గదిలోకి పిలిచి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఒంటిపై ప్రైవేట్ పార్ట్స్ ను టచ్ చేస్తూ ఇబ్బందికి గురి చేస్తున్నాడని పిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం గురించి బాలిక రోజు మదన పడుతూ ఉండటం గుర్తించిన తల్లిదండ్రులు ఆరా తీయగా విషయం తెలుసుకున్న బాలిక తండ్రి మొగిలి ఆనంద్ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - కర్లపాలెం

రాష్ట్రస్థాయిలో సాల్వో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా అక్టోబర్ 26నుంచి 29వరకు విజయవాడలో నిర్వహించిన సైకిలింగ్ పోటీల్లో మండలంలోని చింతాయపాలెం నల్లూరి రాజయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం తోట వెంకటరాజు ఆదివారం తెలిపారు. అండర్ 14 బాలుర విభాగంలో పిట్టు చిన్న అయ్యప్పరెడ్డి సైక్లింగ్ పోటీల్లో మూడవ స్థానం, ట్రాక్ సైకిల్ కిలోమీటర్ పోటీల్లో 3వ స్థానం సాధించినట్లు తెలిపారు. అండర్ 17 బాలుర విభాగంలో కుంచాల భవాని శంకర్‌రెడ్డి 20కిలోమీటర్ల రోడ్డు ఈవెంట్లో బంగారు పతకం కైవసం చేసుకుని డిసెంబర్ 3నుంచి 5వరకు జార?ండ్ రాష్ట్రం రాంచీలో జరిగే జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు

సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులతో హెచ్ఎం

అర్హత సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం గోపి, ఉపాధ్యాయులు అభినందించారు.

భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అద్దంకి

పవన్ కుమార్‌రెడ్డి

ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి జారి పడి కూలీ మృతి చెందిన సంఘటన పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్య శాల వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన పవన్ కుమార్‌రెడ్డి పట్టణంలోని వేలమూరిపాడు రోడ్డులోని జగనన్న కాలనీలో నివాసం ఉంటూ బెల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం కావడంతో పని లేదని మృతుని స్నేహితుడు పట్టణంలోని ఓ బెల్దారి మేస్త్రి వద్ద పనికి ఒప్పుకొని ఆ పని చేస్తున్న నేపథ్యంలో మృతుడు స్నిహితుని కోసం పని దగ్గరకు వచ్చి స్నిహితునికి సాయం చేయబోయి మట్టిని బిల్డింగ్‌పై నుండి కిందకు పోసే క్రమంలో ప్రమాద వశాత్తు జారి పడి మృత్యువాత పడ్డాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఖాదర్ భాషా ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆసుపత్రిలో చిన్నారికి ఆర్థిక సాయం అందిస్తున్న నిజాం

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ గుంటూరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొన్నూరు పట్టణానికి చెందిన షరీనా కాల్మి అనే బాలిక వైద్య ఖర్చులకు చందోలు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నిజాం రూ.20వేల ఆర్థిక సాయాన్ని గుంటూరు ఆసుపత్రిలో ఆదివారం అందజేసి పాప కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చందోలులో నిజాం విలేకరులతో మాట్లాడారు. బాధిత చిన్నారి తండ్రి ఒక బైక్ మెకానిక్ అన్నారు. ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే కావడంతో బాలిక వైద్య ఖర్చులు రూ.లక్షల్లో అవసరం కావడంతో తమ వంతు ఆర్థిక సహాయం అందజేశామని అన్నారు. తీవ్రమైన మెదడు వ్యాధితో బాధపడుతున్న పాప వైద్య ఖర్చులకు దాతలు స్వచ్ఛందంగా సహాయం అందించి పాప ప్రాణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఖుద్దూస్, ఈర్ల గురువయ్య, ఎస్ఎం జాదా, సూర్య శ్రీనివాసరావు, షేక్ ఖాసీం షరీఫ్, టీడీపీ నాయకులు మొహమ్మద్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

న్యూజిలాండ్ మీట్ అండ్ గ్రీట్ సభలో ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - పర్చూరు

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశమని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్నారై న్యూజిలాండ్ తెలుగుదేశం ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మతో కలిసి ఆయన ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎన్‌టిఆర్ తెలుగుదేశంను స్థాపించారని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో పార్టీని స్థాపించిన ఆయన ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం నినాదంతో ప్రజల గుండెల్లో పార్టీని నింపారన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజల కష్టాలు తీర్చడం కోసం తెలుగుదేశం నిరంతరం పనిచేస్తుందన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అఖండ విజయం సాధించిందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు తెలుగుదేశంకు పట్టం కట్టారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అదొగతి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో ఉంటే తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని అన్నారు. దేశ చరిత్రలో లేని విధంగా జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు ధ్వంసం అయ్యాయన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలకు పారదర్శక పాలన

న్యూజిలాండ్ తెలుగుదేశం వెబ్‌సైట్ ప్రారంభిస్తున్న ఏలూరి

అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. విదేశాల్లో ఉంటూ రాష్ట్రానికి మంచి జరగాలనే లక్ష్యంతో పనిచేస్తున్న అందరికీ అభినందనలు అన్నారు. ఏమి ఆశించకుండా రాష్ట్ర భవిష్యత్తుకు, ప్రజల అభ్యున్నతికి పాటుపడడం ఆదర్శం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగిన సమయంలో ప్రజలను చైతన్యం చేయడంలో ప్రవాసాంధ్రుల పాత్ర అమోఘం అన్నారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించినప్పుడు 100 దేశాల్లో నిరసనలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో న్యూజిలాండ్‌లో సైతం నిరసన తెలిపి మద్దతు ఇవ్వడం మర్చిపోలేనిదని అన్నారు. తెలుగుదేశం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా న్యూజిలాండ్ తెలుగుదేశం పార్టీ వెబ్సైట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మద్దుకూరు దిలీప్, ప్రతాపరెడ్డి, మజీద్, సామ్యూల్, జితేంద్ర, నిమ్మగడ్డ మమత పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - రేపల్లె

తోట శివనాగులు (30)

కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని పిరాట్లంక గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన తోట శివనాగులు (30) తన భర్త రాజేష్‌తో గొడవపడి పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. కుటుంబ కలహాల కారణంగానే శివనాగులు పురుగుల మందు తాగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చౌడాయపాలెం ఎస్ఐ జ్యోతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టంగుటూరులో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు

మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి- టంగుటూరు

రాగాయకుంటకు సంబంధించిన 26 ఎకరాల స్థలాన్ని చెరువుగా ఏర్పాటు చేస్తే టంగు టూరులో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు తెలిపారు. సిపిఎం టంగుటూరు ఏరియా మహాసభ కామ్రేడ్ టి.రాము అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. తొలుత సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు సుబ్బారావు ఎగురవేశారు. సభలో పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ టంగుటూరు గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పాలేరు, ముసి నుంచి నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ టంగుటూరుకు శాశ్వత మంచి నీటి వసతిని ఏర్పాటు చేయక పోవటం పాలకుల నిర్లక్ష్య మన్నారు. రాగాయకుంటకు సంబంధించిన 26 ఎకరాల స్థలాన్ని చెరువుగా ఏర్పాటు చేసి పాలేరు, ముసి నుంచి నీరు లిఫ్ట్‌చేసి నింపితే టంగుటూరులో నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న టంగుటూరు ప్రజలకు విముక్తి కలగాలంటే సెంటర్‌లోని రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. టంగుటూరు కొత్త కాలనీలలో మౌలిక వసతులు సక్రమంగా లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లెలమూడి ప్రాజెక్టు వద్ద మేట వేసిన ఇసుకను తొలగించడం వల్ల జరుగుమల్లి, శింగరాయకొండ మండలాల్లో 9 చెరువులకు నీరు వస్తుందన్నారు. ఫలితంగా సాగు,తాగు నీటిసమస్య పరిష్కార మవుతుందన్నారు. అనంతరం సిపిఎం టంగుటూరు ఏరియా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా టి.రాము, సభ్యులుగా వి.మోజెస్, టి.వెంకటరావు, వి.సింగయ్య, షేక్ మీరాస్ ఎన్నికయాక్యరు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కె.ఆంజనేయులు, జి.శ్రీనివాసులు, వి. బాలకోటయ్య, పి.రవికుమార్, బి.శివయ్య, జి.సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

'దాచూరి' వైద్యశిబిరానికి విశేష స్పందన

వైద్యసేవలను వినియోగించుకున్న 1590 మంది

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక సంతపేటలోని టిటిడి కళ్యాణ మండపం ప్రాంగణంలో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో బిపి,షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు 1,590 మంది వైద్య సేవలు పొందారు. వైద్య శిబిరంలో డాక్టర్ బి హరిబాబు, డాక్టర్ ఎల్.జాన్ రిచర్డ్స్, డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ ధీరజ్‌బాబు, డాక్టర్ ఎస్.సందీప్ ప్రకాష్, డాక్టర్ ఎం.శరత్, డాక్టర్ రవితేజ, డాక్టర్ కొల్లా భారతి, డాక్టర్ సమీర్, డాక్టర్ సుధాకర్‌బాబు వైద్య సేవలు అందించారు. రూ.200లకే రెండు నెలలకు సరిఫడా మందులు, తక్కువ ధరకు ఇన్సులిన్లు అందజేశారు. మెడికల్ క్యాంపు నందు రిజిస్ట్రేషన్, టెక్నికల్, ఫార్మసీ, కౌన్సిలింగ్, వివిధ విభాగాలలో పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఎన్‌సిసి విద్యార్థులు, సుమారు 140 మంది వాలంటీర్స్‌గా పాల్గొని సేవలం దించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు మాట్లాడుతూ వైద్యం ఖరీదైన నేటి రోజుల్లో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, జిబిర్ పౌండేషన్ సహకారంతో, యుటిఎఫ్ సౌజన్యంతో ప్రతి రెండులకు ఒకసారి రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహణకు దాతలు రాపర్ల గ్రామ వాస్తవ్యులు ఢాకా చింపిరిరెడ్డి, భార్య వెంకమ్మ గార్ల జ్ఞాపకార్థం రూ.10వేలు సుబ్బారెడ్డి చేతులు మీదుగా అందజేసినట్లు తెలిపారు. చీమకుర్తికి చెందిన డాక్టర్ జవహర్ రూ.10 వేలు, మద్దిపాడుకు చెందిన సుబ్బారావు రూ.2వేలు అంద జేసినట్లు మాదాల వెంకట్రావు తెలిపారు. దాతలకు కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్యాంపులో స్వచ్ఛందంగా పాల్గొని సేవలందిస్తున్న వైద్యులకు, వాలంటీర్లకు, హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వైద్యశిబిరానికి వచ్చిన రోగులు

క్రీడా వికాస కేంద్రం

క్రీడా వికాస కేంద్రంలో అక్రమ వసూళ్లు

ప్రజాశక్తి-మార్కాపురం

అధికారాన్ని అడ్డుపెట్టుకున్న కొందరు అధికార పార్టీ నేతలు అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.! అక్రమ సంపాదన కోసం క్రీడా వికాస కేంద్రాన్ని వదల్లేదు. మార్కాపురంలోని క్రీడా వికాస కేంద్రం నిర్వహణ బాధ్యత 'శాప్' ఎవ్వరికీ అప్పగించలేదు.కొందరు అధికార పార్టీ నేతలు మాత్రం క్రీడాకారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వినివస్తున్నాయి. క్రీడాకారుల ప్రోత్సాహించేందుకు రూ. 2 కోట్ల వ్యయంతో మార్కాపురంలో 'ప్లే అండ్ పే' పద్ధతిపై క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మించారు. గత ప్రభుత్వంలో అప్పటి టూరిజం-క్రీడల శాఖ మంత్రి రోజా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. క్రీడా వికాస కేంద్రం నిర్మాణం కాంట్రాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి దక్కించుకున్నారు. పనులు సకాలంలో పూర్తి చేశాడు. ప్రారంభం అనంతరం నిర్వహణ బాధ్యత కుందురు శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి పొందాడు. అందు కోసం శాప్‌కు రూ. లక్ష డిపాజిట్ చేశాడు. నెలనెలా రూ. 15,116 లీజు రుసుంగా శాప్ సంస్థకు చెల్లించారు. లీజు రుసుం చెల్లించడంతో పాటు వాచ్‌మెన్, స్వీపర్ జీతాలతో పాటు విద్యుత్ బిల్లు కూడా లీజు దక్కించుకున్న వారే చెల్లించాల్సి ఉంది. మొన్నటి వరకు లీజు దక్కించుకున్న వ్యక్తి ఆ విధంగా నిర్వహించారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో టిడిపి నేతలు రంగ ప్రవేశం చేశారు. తొలుత లీజు పొందిన వ్యక్తిని అడ్డుకున్నట్లు తెలిసింది. పైగా వైసిపి అనే ముద్ర వేశారు. లీజు పొందిన వ్యక్తి కూడా తనకు ఈ నిర్వహణ వద్దని శాప్ ఎండికి లేఖను పంపారు. లీజు రద్దు చేయాలని, రూ. లక్ష డిపాజిట్ ఇవ్వాలని కోరారు. క్రీడా వికాస కేంద్రం తాళాలు కూడా అప్పగించారు. అధికార పార్టీ అనుకూల వ్యక్తులు కొందరు క్రీడా వికాస కేంద్రాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. క్రీడాకారుల నుంచి నెలకు రూ. 600 వంతున వసూలు చేస్తున్నట్లు సమాచారం. క్రీడా ప్రాధికార సంస్థ అధికారులకు ఈ విషయం తెలిసినా ఎలాంటి స్పందన లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ఇలాగే వదిలేస్తే క్రీడా వికాస కేంద్రం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా మెయింటినెన్స్ ఇబ్బందులు తప్పవు.

మలేరియా రహిత జిల్లా కోసం కృషి

- డెంగీ, చికున్ గున్యా నివారణకు చర్యలు
- లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో సమన్వయం
- వెక్టర్ బార్న్ కంట్రోల్ హైజీన్ యాప్‌తో ప్రయోజనాలు
- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వి.శ్రావణ్‌కుమార్

ముఖాముఖి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దోమలను నిర్మూలించి మలేరియా రహిత జిల్లాగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. డెంగీ, చికున్ గున్యా కేసుల నివారణకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళుతున్నామన్నారు. సీజన్ వ్యాధులపై సబ్ యూనిట్ అధికారులు ప్రజలకు అవగాహన కలిస్తున్నారన్నారు. వెక్టర్ బార్న్ కంట్రోల్ హైజీన్ యాప్‌తో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. జిల్లాలో మలేరియా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్ర మాలను ఆయన ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే..

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలో మలేరియా, డెంగీ, చికున్ గున్యా వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యు ఎస్‌తో కలసి ప్రజలకు మెరుగైన పారిశుధ్యం, కార్యక్రమాలు, సురక్షిత మంచినీరు లాంటి కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నాం. సీజనల్ వ్యాధులపై ప్రజలలో అవగాహన కలిగిస్తున్నాం. జిల్లా మలేరియా శాఖ పరిధిలో 15 సబ్ యూనిట్స్ ఉన్నాయి. సబ్ యూనిట్ అధికారులు, ఎఎన్ఎంలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తున్నారు.

మలేరియా కేసులపై అప్రమత్తత

మలేరియా కేసుల పట్ల అప్రమత్తంగా ఉన్నాయి. మలేరియా కేసు నమోదైన వెంటనే ఆ ప్రాంతంలో సుమారు 50 ఇళ్లలో ర్యాపిడ్ పరీక్షలు జరుపుతున్నాం. చుట్టుపక్కల ప్రాంతాలలో ఫాగింగ్, అబేట్ స్ప్రేయింగ్ చేస్తున్నాం. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నాం. చీమకుర్తి గ్రానైట్ క్వారీయింగ్ జరిగే చుట్టుపక్కల ప్రాంతాలలో మలేరియా కేసులు నమోదవుతున్నాయి. మత్స్య శాఖ ఆధ్వర్యంలో క్వారీ గుంతలలో గంబూషియా చేపలు వేస్తున్నాం. 5 కేసులు నమోదైతే వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాం. దోమల లార్వాలు, దోమల నిల్వలపై పైరాథ్రియం, అబేట్ స్ప్రేయింగ్ చేసి నిర్మూలిస్తున్నాం. 2024లో ఇప్పటి వరకు 4,18,704 మందికి పరీక్షలు నిర్వహించగా 17 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 2023 సంవత్సరంలో 3,49,427 మందికి పరీక్షలు నిర్వహించగా 6 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 2022 సంవత్సరంలో 3,97,000 మందికి పరీక్షలు నిర్వహించగా 1 పాజిటివ్ కేసు నమోదైంది. 2021 సంవత్సరంలో 3,59,833 మందికి పరీక్షలు నిర్వహించగా 3 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 2020లో 2,64,087 మందికి పరీక్షలు నిర్వహించగా 3 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

డెంగీ, చికున్ గున్యాపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లాలో డెంగీ, చికున్ గున్యా కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో ర్యాపిడ్ కిట్స్ అందజేశాం. ఎలీసా పరీక్ష ద్వారా డెంగీ నిర్ధారణ అయిన వెంటనే చుట్టు పక్కల ప్రాంతాలలో ఫాగింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ చేస్తున్నాం. 2024లో ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 270 డెంగీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రోగులు డిశ్చార్జి అయ్యారు. ఎలాంటి ప్రాణ నష్ట జరగలేదు. 2017 సంవత్సరంలో అత్యధిక ంగా 751 పాజిటివ్ కేసులు, 2019లో 439 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

వెక్టర్ బార్న్ కంట్రోల్ హైజీన్ యాప్‌తో ప్రయోజనాలు

దోమల నిర్మూలన, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెక్టర్ బార్న్ కంట్రోల్ హైజీన్ యాప్‌ను ప్రవేశపెట్టింది. గ్రామాలలో ఎక్కడైనా దోమల నిల్వలు, పారిశుధ్య సమస్యలు ఉంటే ఎఎన్ఎం ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ ఫొటోలు పంచాయతీ కార్యదర్శి లాగిన్‌కి వెళతాయి. పంచాయతీ సిబ్బంది దోమల మందు కొట్టినా, పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తే తిరిగి ఎఎన్ఎం ఫొటోలు తీసి తిరిగి యాప్‌లో అప్‌లోడ్ చేస్తుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాలలో డ్రై డే పాటిస్తున్నాం. దోమల నివారణకు అవసరమైన పైరిథ్రియం, అబేట్ మందులు అందుబాటులో ఉన్నాయి. వీటిని అవసరమైన మున్సిపాలిటీలకు ఇస్తున్నాం. 15 సబ్ యూనిట్ పరిధిలో ఫాగింగ్ యంత్రాలు, తైవాన్ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయి. లైన్ డిపార్ట్‌మెంట్స్ సహకారంతో దోమల నిర్మూలనకు చర్యలు చేపడుతున్నాం.